
ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ
బుధవారం 28-05-2025 పేజీలు : 9

## సంగెం మండల
# శంకర్ దాదాలు..
### అర్హత లేకున్నా వైద్యులుగా చెలామణి

- నకిలీ డాక్టర్ల పై చర్యలేవి..?చోద్యం చూస్తున్న అధికారులు..!
- మండలంలో రోజురోజుకు పెరిగిపోతున్న నకిలీ వైద్యులు
- విచ్చలవిడిగా హయర్ యాంటీబయాటిక్ వాడకాలు..
- అమాయక గ్రామీణ ప్రజల జీవితాలతో

చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులు

**సంగెం,మే27(ప్రజాజ్యోతి):** ఎంబిబిఎస్ డాక్టర్లు కాదు..ఎం.డిలు అంతా కన్న కాదు.. కనీసం రష్యన్ ఎం.డి కూడా లేదు..అయినా వారు క్లినిక్ లలో ప్రతిరోజు 10 నుంచి 20 కి పైగా ఓపిలు, ఆ క్లినిక్ లలో అడ్మిట్ లు సైతం ఉంటాయి.అంతేకాదు ఒక అసిస్టెంట్ ను కూడా పెట్టుకొని వైద్యం చేస్తూ,పేద ప్రజలను నుండి అందినకాడికి దోచుకుంటున్న శంకర్ దాదా ఆర్.ఎం.పి.లపై ప్రత్యేక కథనం..వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని పలు గ్రామాలలో నేమ్ బోర్డు లేకుండా క్లినిక్ లను గత కొంతకాలంగా నిర్వహిస్తున్నారు.



5 లో..

## శిక్షణలో భూ సర్వే పై
# పట్టు సాధించాలి


- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



4 లో..

**హసన్ పర్తి, మే-27(ప్రజాజ్యోతి):** లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో
# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి




- సీఎం రేవంత్ రెడ్డి
- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**వరంగల్ జిల్లా కలెక్టరేట్, మే 27 (ప్రజా ప్రతినిధి)** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

మిగతా 7లో...

## బిజెపి జిల్లా స్థాయి విస్తృత సమావేశం

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్**



**వరంగల్ సిటీ,మే27 (ప్రజాజ్యోతి)::**
వరంగల్ జిల్లా బిజెపి పార్టీ విస్తృత సమావేశం రాష్ట్ర బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కు ఎర్రబెల్లి ప్రదీప్ రావు వి పూల బోకే ఇచ్చి శాలువతో సత్కరించినారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజెపి పార్టీ పరిస్థితిపై సమీక్షించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రశేఖర్ పార్టీ శ్రేణులకు సలహాలు సూచనలు అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కన్నా 11 వేల ఓట్లు ఆదిక్యంలో బిజెపి సాధించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని నియోజకవర్గాలు వరంగల్ తూర్పు లాగానే ఓటింగ్ శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, డాక్టర్ వన్నాల వెంకటరమణ, జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి, కర్ని రవీందర్, బోరిగం నాగరాజ్, అర్జున్ గౌడ్ మరియు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురం నూతన తహశీల్దార్ గా వేణుగోపాల్

**వెంకటాపురం మే 27 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తహశీల్దార్ల బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇంతకాలం ఇక్కడ విధులు నిర్వహించిన తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య భూపాలపల్లి జిల్లాకు బదిలీ కావడంతో కన్నాయిగూడెం మండలంలో తహశీల్దార్ గా పనిచేసిన వేణుగోపాల్ మంగళవారం వెంకటాపురం మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.



## జూనియర్ కళాశాల విద్యార్థులకు నూతన భవనం మంజూరు చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్**

**వెంకటాపురం మే 27 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు నూతన భవనం మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)వెంకటాపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్ మాట్లాడుతూ..మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులకు నూతన భవనం లేక పేద,మధ్య తరగతి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గాక విద్యార్థులు గత 5 సంవత్సరలనుంచి స్కాలర్షిప్లు రాక కళాశాలకు వెళ్లలేక వారి చదువులు మధ్యలోని ఆగిపోతున్నాయని,వెంటనే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు



## ఖరీఫ్ సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

**-రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బేషరతుగా కొనుగోలు చేయాలి**

**-ఎంసిపిఐ పేరుతో కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కలిగించే పద్ధతులు మానుకోవాలి**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట, ప్రజాజ్యోతి:**
ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న ప్రభుత్వం కనీస వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా తక్షణమే వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి, యాసంగి సీజన్ రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బేషరతుగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య)-ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతు రాజ్యం అని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని రైతాంగం ఆరుగాలం కష్టించి యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని సరైన పద్ధతుల్లో కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్క వేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలతో రైతుల ధాన్యాలు తడిసి నష్టపోతున్నారని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటారని సర్క్యులర్ జారీ చేసి చేతులు దులుపుకుంది తప్ప ఎక్కడ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు అధికారులు కొనుగోలు కేంద్రాల బాధ్యులు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రుతుపవనాలు వస్తున్నాయని తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం నేటికీ క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు భూ సమస్యలు పరిష్కారం చేయకుండా సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకుండా ఏమీ పట్టనట్లు సిగ్గుచేటు అన్నారు. రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు, రుణాలు పరికరాలు అందుబాటులో ఉంచి నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కుంటి సాకులతో ఆపిన రైతుల రెండు




లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతుల ఎకౌంట్లో డబ్బులు వేయాలని అలాగే పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా డబ్బులను తక్షణమే రైతులకు అందించే ఆదుకోవాలని కోరారు.కమ్యూనిస్టుల ఐక్యతకు ఓంకార్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న ఎంసిపిఐ(యు) ప్రయత్నాలను అందరూ హర్షిస్తుంటే ఎంసిపిఐ పేరుతో ప్రధమ మహాసభలంటూ ప్రజలను కమ్యూనిస్టు శ్రేణులను గందరగోళపరిచే విధంగా కొంతమంది ద్రోహులు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. ఓంకార్ ఆశయాల పైన కమ్యూనిస్టుల ఐక్యత పైన నీతిగా నిజాయితీగా ముందుకు సాగాలనే కనీస చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎంసిపిఐ(యు) తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య నర్ర ప్రతాప్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ మాలి ప్రభాకర్ సంగం రాజన్న ఎగ్గని మల్లికార్జున్ పెరబోయిన ఐలోని తదితరులతోపాటు ఉమ్మడి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లోఆకస్మిక తనిఖీ : కలెక్టర్

**విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు : కలెక్టర్ సత్య శారద**




**నర్సంపేట/27 మే, ప్రజాజ్యోతి:**
నర్సంపేట పట్టణంలోనిపరమేశ్వర వితన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో



రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకుపోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలనిసూచించారు.కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు..

# వానకాలం సాగులో పాటించాల్సిన మెలుకువలపై అవగాహన

**బయ్యారం,,మే 27. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బయ్యారం సొసైటీ మీటింగ్ హాల్ లో రైతులకు కోసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ నిర్మల, కేవీకే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై రైతులకు వానాకాలం సాగులో మెలుకువలు,పాటించవలసిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు. అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి పచ్చి రొట్టె విత్తనాలు పంట మార్పు గురుంచి రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బయ్యారం పాక్స్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొని రైతులకు రసాయనిక ఎరువులు వాడకం, యూరియా వాడకం తగ్గించవలసిందిగా రైతులకు సూచించారు. అదే విధంగా కేవీకే మల్యాల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విత్తన శుద్ధి ఎంపిక గురుంచి, వరిలో వెదజల్లే పద్ధతి లో కలుపు, యాజమాన్యం



గురుంచి రైతులకు తెలియజేశారు. వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం కావల్సిందిగా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమనికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,కెవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు,ఏఓ రాజు,బయ్యారం మండల వ్యవసాయధికారి రాంజీ,కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతికుమార్,రాంబాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు రచన,తేజస్వి,అఖిల్,ఫయాజ్, నాగరజు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి

**- సైకాలజిస్ట్ డా. బరుపాటి గోపి**



**వరంగల్ సిటీ, మే27 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఉర్సు గుట్ట బైపాస్ రోడ్డులో గల బిర్లా మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్స్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కి లైఫ్ స్కిల్స్ మేనేజ్మెంట్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. వరంగల్ డీఈఓ మామిడి జ్ఞానేశ్వర్ పర్యవేక్షణలో డిఆర్పి లుగా పెద్ది రాజు, శంకర్య మరియు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్, మోటివేటర్ డాక్టర్ బరుపాటి గోపి పాల్గొని ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణా అందించారు. విద్యార్థుల యొక్క ప్రస్తుత ప్రవర్తన విధానాలను అర్థం చేసుకొంటూ సరికొత్త విధానంలో శిక్షణ ఇచ్చే నైపుణ్యాలను ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్పడం జరిగింది.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**-సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్.**



**బయ్యారం, మే 27. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ బోడు పంచాయితీ లో సిపిఐ పార్టీ బయ్యారం మండల కౌన్సిల్ సమావేశం మంగళవారం కాంతమ్మ అధ్యక్షతన ఏర్పాటు చెయ్యగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన సందర్భంలో సయోధ్య కుదిరినప్పుడు ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపితే తప్పేంటి అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మావోయిస్టుల పేరుతో అమాయకులైన గిరిజనులను, ఆదివాసీల ను, గోండులను చంపడం సరైనది కాదన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇడ్లు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూన్ 7వ తేదీన జరిగే బయ్యారం సిపిఐ మండల మహాసభను,సిపిఐ సీనియర్ నాయకులు బద్రునాయక్ యొక్క స్థూపం శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకన్న, నాదెండ్ల పద్మ గంగారబోయిన రాజు, పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ విధానం జూన్ 2 నుండి ప్రారంభం

**ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ : డి. ఫణీందర్**

**జనగామ (కొడకండ్ల) : మే 27 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఆస్తులు/ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోనుటకు స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణీందర్ తెలిపారు. కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ఆస్తులు/ ప్లాట్స్?ను ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయటకు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు చేపట్టనట్లు తెలిపారు. చివరి దఫాగా జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టడ జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి 10 –15 నిమిషాల s వ్యవధిలో రిజిస్ట్రేషన్, మ్యూటెషన్ పూర్తి చేసి దస్తావేజులు అందజేస్తామని తెలిపారు. ఒక రోజుకు 48 స్లాట్ అందుబాటులో ఉంటాయని, స్లాట్ బుకింగ్ చేసుకోవటానికి **registration.telangana.gov.in** వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ ఎం. కిశోర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

**సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి**

**ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంపులు**



**భూపాలపల్లి రూరల్, మే 27 (ప్రజాజ్యోతి):**
క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని భూపాలపల్లి సింగరేణి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గత 27 రోజుల నుండి నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొంటే శరీర దారుఢ్యము అలాగే మెదడు కూడా చురుకుగా పని చేస్తుందనీ, ప్రతిరోజు క్రీడలను సాధనం చేయడం వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో చాలామంది విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని గ్రౌండ్ తీసుకురడం చాలా అభినందనీయమని అన్నారు. ఏప్రిల్ 29 ప్రారంభమైన సమ్మర్ కోచింగ్ క్యాంప్ (వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్ మరియు అథ్లెటిక్) ఈ గేమ్స్లలో భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికుల, పరిసర ప్రాంత 18 సంవత్సరములు లోపు వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు 25 రోజులపాటు ఈ గేమ్లలో శిక్షణ ఉదయమ, సాయంత్రమ క్వాలిఫైడ్ కోచులచే శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ కోచింగ్ క్యాంప్ లో సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొని వివిధ గేమ్స్లలో శిక్షణ తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మూట పలుకుల రమేష్ , ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి మారుతి, కేరళ గౌరవ కార్యదర్శి పి శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్లు తిరుపతి నాయక్, రఘువీర్, నెహ్రూ, శరత్, ఐశ్వర్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 27, ప్రజా జ్యోతిః**గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశ లో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతివరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో



**భీమదేవరపల్లి మే 27 ప్రజా జ్యోతి....**
నర్సరీలను ఆకస్మిక తంఢ్రి చేసిన జిల్లా పరిషత్ సీఈవో విద్య లత. మంగళవారం మండలంలోహనుమకొండ జిల్లా పరిషత్ సి ఈ ఓ విద్యాలత ముల్కనూర్ ,భీమదేవరపల్లి గ్రామా పంచాయతీ ల పరిధి లోని నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు గ్రామాలలోని డ్రైనేజిల పరిశుభ్రత కోసం కమ్యూనిటీ సోక్ పిక్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరేశం ,ఏ పి ఓ కుమారస్వామి, కార్యదర్శిలు పూర్ణాచెందర్, రాజకుమార్, టి ఏ లు రవి ,లావణ్య తో పాటు ఫిల్డ్ అసిస్టెంట్ లు కృష్ణ ,శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో భూ సర్వే పై పట్టు సాధించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హసన్ పర్తి, మే-27(ప్రజాజ్యోతి):**
లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు,సీనియర్ లైసెన్స్ డ్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పెసరు బొందయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో మనం సైతం దేశం కోసం తిరంగా ర్యాలీ






**వర్ధన్నపేట, మే 27 (ప్రజా జ్యోతి):**
మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం, తిరంగా ర్యాలీ. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర( సంఘటన) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి , జి పాల్గొన్నారు. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన జవాన్లకు వందనం అని కొనియాడారు. సైనికులు చేసిన సేవలకు భారతదేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంత నుండి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్లకు ముగ్గురికి సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్ , మాజీ జిల్లా అధ్యక్షులు , ఎడ్ల అశోక్ రెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చురుకుగా పనిచేసే వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

**వచ్చునూరి కరుణాకర్**



**భీమదేవరపల్లి మే 27 ప్రజా జ్యోతి...** చురుకుగా పని చేసే వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు పర్చునూరు కరుణాకర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు పచునూరి కరుణాకర్ మాట్లాడుతూ 2023 కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ తో ఎమ్మెల్యే టికెట్ రాకముందు నిలిచిన వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో చురుకుగా పాల్గొన్న వారికి భీమదేరుపల్లి మండలంలో 23 గ్రామ పంచాయతీ లు 49 బూతుల్లో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారికి 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల నిర్వహణలో కాంగ్రెస్ పార్టీకి అందుబాటులో ఉండి ఎన్నికల్లో సమయం పాటించి న వారికి అవకాశం కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత 18 నెలల కాలంలో చేసిన వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో , కార్యకర్తలను సమయపాలనచే ముందుకు తీసుకు వెళ్లే వారి నాయకులను గుర్తించాలి. 2019లో పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు పొన్నం ప్రభాకర్ ను నట్టేట ముంచిన వారిని టిఆర్ఎస్ పార్టీలో కి వెళ్లి వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవులు ఇవ్వకూడదు. మన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ 2017 నుండి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని వారు ముఖ్యంగా విషయాన్ని గమనించాలి .50 సంవత్సరాలకు దాటిన వారికి ఇవ్వరాదు, ప్రతి మండల పరిధిలో 35 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారికి ఇవ్వాలని సూచనలు చేశారు. కొన్ని పార్టీలు మధ్యతరగతి వయసుల వాళ్ళని తీసుకొని వారి పార్టీలను ముందుకు తీసుకెళ్తున్నాను కానీ అన్నారు. మంత్రివర్యులు పొన్నంప్రభాకర్ కొద్దిగా చర్య తీసుకుని మళ్లీ అధికారంలోకి వచ్చేటట్టు పనిచేసే వారికి మండల పగ్గాలు అప్పజెప్పాలని విజ్ఞప్తి. కుల మత భేదం లేకుండా అవకాశం కల్పించాలని పర్చునూరి కరుణాకర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నీ కోరారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**హసన్ పర్తి, మే-27(ప్రజాజ్యోతి):**
ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్,ఎడిఎ రాజ్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి అనురాధ, టెక్నికల్ ఎఒ కమలాకర్, ఏఇవో లు భాస్కర్,కల్పన, సుమన్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సంగెం మండల శంకర్ దాదాలు..

## అర్హత లేకున్నా వైద్యులుగా చెలామణి

- నకిలీ డాక్టర్ల పై చర్యలేవి..?చోద్యం చూస్తున్న అధికారులు..!
- మండలంలో రోజురోజుకు పెరిగిపోతున్న నకిలీ వైద్యులు
- విచ్చలవిడిగా హయర్ యాంటీబయాటిక్ వాడకాలు..
- అమాయక గ్రామీణ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులు



**సంగెం,మే27(ప్రజాజ్యోతి):**
ఎంబిబిఎస్ డాక్టర్లు కాదు..ఎం.డిలు అంతా కన్న కాదు..కనీసం రష్యన్ ఎం.డి కూడా లేదు..అయినా వారు క్లినిక్ లలో ప్రతిరోజు 10 నుంచి 20 కి పైగా ఓపిలు,ఆ క్లినిక్ లలో అడ్మిట్ లు సైతం ఉంటాయి.అంతేకాదు ఒక అసిస్టెంట్ ను కూడా పెట్టుకొని వైద్యం చేస్తూ,పేద ప్రజలను నుండి అందినకాడికి దోచుకుంటున్న శంకర్ దాదా ఆర్.ఎం.పి.లపై ప్రత్యేక కథనం..వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని పలు గ్రామాలలో నేమ్ బోర్డు లేకుండా క్లినిక్ లను గత కొంతకాలంగా నిర్వహిస్తున్నారు.ఈ క్లినిక్ లను పదవ తరగతి చదివిన వ్యక్తులు ఏకంగా ఎంబిబిఎస్ ఎం.డి జనరల్ డాక్టర్ రేంజిలో ఏర్పాటు చేసి ప్రతిరోజు సాధారణంగా 10 నుంచి 20 వరకు ఒపి చూస్తుంటారు.ఈ ఆర్.ఎం.పి లు ఓపి చూడడమే కాకుండా సీతారామయ్య చిట్టీల పై మెడిసిన్ కూడా ఎంబిబిఎస్ డాక్టర్ రేంజ్ లో రాసి,అదే క్లినిక్ లో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ లో కొనుగోలు చేయమంటారు.ఈ క్లినిక్ లలో చిన్నపిల్లల దగ్గర నుండి 60,70 ఏళ్ల పేషంట్ల వరకు కూడా నిత్యం ట్రీట్మెంట్ చేస్తుంటారని అక్కడ ఉన్న స్థానికులు చెప్తున్నారు.వారు చదివిన చదువుకు చేస్తున్న వైద్యానికి సంబంధం లేకున్నా,అనారోగ్య కారణాలతో క్లినిక్ లకు వచ్చే పేషంట్ల నుండి కొందరు రక్త పరీక్షలు,మెడిసిన్,బెడ్ ఛార్జ్,డాక్టర్ ఫీజ్ పేరుతో దోచుకొని వారి జేబులకు చిల్లు పెడుతున్నారు.

**పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పలు సబ్ ఆరోగ్య కేంద్రాలు ఉన్న ఎంబిబిఎస్ రేంజ్ లో దర్జాగా పలువురు ఆర్ఎంపి లు క్లినిక్ లను నడుస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఉన్న,ఈ క్లినిక్ ల పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు.విచిత్రం ఏమిటంటే కొన్ని క్లినిక్ల కోసం చుట్టు దాదాపు పది గ్రామాల నుండి పేషెంట్లు రావడం ద్వారా ప్రతిరోజూ పది ఒసిలు,ఆరు ఐబిలు లాగా సాఫీగా క్లినిక్ లను నడుస్తున్నారని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.సాధారణ టైం లోనే ఈ క్లినిక్ కి ఎంతో మంది పేషెంట్లు వచ్చిపోతుంటారు.అదే ఏదైనా సీజనల్ వ్యాధులు వస్తే,50 కి పైగా ఒపి లు ఉంటారని,కనీసం అక్కడ ఐదు నిమిషాలు నిలబడేందుకు కూడా స్థలం లేకుండా పేషెంట్లు కిక్కిరిసిపోతారని స్థానికులు పేర్కొంటున్నారు.ఇలాంటి క్లినిక్ లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని ఆర్ఎంపీల ఇళ్లలో నిర్వహించే ప్రత్యేక మెడికల్ షాపులను తనిఖీలు చేసి,తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు,రోగులు వేడుకుంటున్నారు.విచిత్రం ఏమిటంటే వరంగల్ డిఎంహెచ్ఓ,డిప్యూటీ డిఎంహెచ్ఓ ఇద్దరూ కూడా మండల కేందంలోని పి.హెచ్.సి సందర్శించినప్పుడు కూడా ఈ క్లినిక్ లను సందర్శించకుండా ఉండటంలో స్థానిక ప్రజలు,చోటా నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.డిఎంహెచ్ఓ పట్టించుకోని యెడల రాష్ట్ర మెడికల్ అధికారులకు మెయిల్ ద్వారా పిర్యాదు చేస్తామని స్థానికులు చెబుతుండటంతో ఎక్కడికి దారితీస్తుందో చూడాలి మరి...



## వైర మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కన్నుమూత

**ఖమ్మం ప్రతినిది. మే 28**

ఖమ్మం జిల్లా రాజకీయాల్లో విషాదం చోటుచేసుకుంది. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మరణం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణుల్లో విషాదం అలుముకుంది. రాజకీయ ప్రస్థానం : మదన్?లాల్ రాజకీయ ప్రస్థానం 2014 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైంది. వైరా నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారిన తర్వాత ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత ఆయన పార్టీకి విధేయుడిగా కొనసాగారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున వైరా నుంచి పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. అయినప్పటికీ, పార్టీ ఆయనపై నమ్మకం ఉంచి, వైరా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన నిరంతరం కృషి చేశారు.

**సీఎం సంతాపం :** మదన్‌లాల్ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు సంతాపం తెలిపారు.

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై

## ప్రత్యేక దృష్టి సారించాలి

**ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను వేగవంతం చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ : పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 27 (ప్రజాజ్యోతి) :** ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ పరిశీలనను మరింత వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, గ్రామంలో ఎక్కడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరిచేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అటువంటి ప్లాస్టిక్ వస్తువులను ప్రజల వద్ద నుంచి ప్రత్యేకంగా సేకరించి, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపిడిఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ల గణపేశ్వర స్వామిని దర్శించుకున్న తరంగాలు ఎడిటర్

**గణపురం ప్రజాజ్యోతి మే 27**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను మంగళవారం అమావాస్య పర్వదినం సందర్భంగా తరంగాలు జాతీయ దినపత్రిక ఎడిటర్ అండ్ చైర్మన్ గడ్డం నాగరాజు గణపేశ్వర స్వామి వారిని దర్శించుకు న్నారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్ర మాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలనిచ్చి, ఆశీర్వచనం ఇచ్చారు . పూజా కార్యక్రమాల అనంతరం గోమాతలకు అరటి పండ్లను అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాకతీయుల కళా సంపద ఎంతో అద్భుతంగా ఉందని, కోటగుళ్లను దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే కోటగుళ్లను సంరక్షిస్తున్న పరిరక్షణ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల సమస్యలను తక్షణమే గుర్తించి తీర్చాలి

- రాష్ట్ర ప్రజలను అన్ని రకాలు గా ఆదుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు నిర్మాణంలో కచ్చితత్వం పాటించాలి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మహబూబాబాద్ ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఋతుపవనాలు, వర్షకాలం పంటల సాగు, ప్రణాళిక తదితర అంశాలపై హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్, వివిధ ప్రాంతాల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు అయినా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూర్, మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఈఈ ఇరిగేషన్ నరసింహరావు, ఉద్యాన శాఖ అధికారి జి.మరియన్న, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పిడి హౌసింగ్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయింది ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను నేను అభినందిస్తున్నా రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించాం గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి. ఒక్క నిముషం వృథా చేయొద్దు నిర్లక్ష్యం వహించొద్దు. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.భూభారతి పేద రైతులకు చుట్టం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి.ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలి మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు అందించండి క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి 29, 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలిజూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి.

# మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడం జాతికి గర్వకారణం

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు**

**ఎంజెఎఫ్ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్**



**దేవరుప్పుల మే 27 (ప్రజాజ్యోతి):** నలభై ఏళ్ల ప్రజా సేవా జీవితంలో ముప్పై ఏండ్ల సామాజిక ఉద్యమాన్ని నడిపి, అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత, వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై, తెలంగాణ అమరుల వీరుల కుటుంబాల భరోసై, తెల్ల రేషన్ కార్డు దారులకు అన్నం మెతుకై, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకు డు మంద కృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అత్యున్నత పురస్కారమైన పద్మ శ్రీ అవార్డు స్వీకరించిన మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం జాతికి దక్కిన గొప్ప గౌరవమని, మాదిగల ఆత్మగౌరవానికి గుర్తింపు అని, దళితుల హక్కుల కోసం, మాదిగ సామాజిక వర్గం ఉద్యమానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంజెఎఫ్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉపాధి కల్పనా అధికారి : పి. సాహితి**

**జనగామ జిల్లా ప్రతినిధి మే 27, (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఈనెల 30 శుక్రవారం నాడు ప్రైవేటు జాబ్స్ కొరకు నిర్వహించే జాబ్ మేళాను జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి పి. సాహితి మంగళవారం తెలిపారు. అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లోటస్ కంపెనీలో నియామకాల కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అర్హత, ఆసక్తి గల జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా, రెజ్యూమ్ లతో పాటు, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈ నెల 30 శుక్రవారం రోజున ఉదయం 10.30 గం.లకు జనగామ జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయము సమావేశపు గది ఎస్-8, లో జరుగు జాబ్ మేళాకు హాజరుకావలసిందిగా జిల్లా ఉపాధి కల్పనా అధికారి పి. సాహితి కోరారు. మరిన్ని వివరాల కొరకు జె. గీత, సీనియర్ అసిస్టెంట్, ఫోన్ నంబర్ 7995430401లో సంప్రదించాలని తెలిపారు.

# ఎమ్మార్పీ మించి అమ్మితే కఠిన చర్యలు

**- వ్యవసాయ సంచాలకులు కే శ్రీపాల్**



**మహాముత్తారం,మే 27. ప్రజాజ్యోతి** మండలంలోని బోర్లగూడెం రైతు వేదికలో మహదేవపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే శ్రీపాల్ మంగళవారం ఫర్టిలైజర్ షాప్స్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని,లూజు పత్తి విత్తనాలు,హాట్ కాటన్ విత్తనాలు అమ్మరాదని సూచించారు.ఎమ్మార్పీ మించి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డ్ , నేమ్ బోర్డ్, బిసిలు మెయింటెన్ చేయాలని ఆదేశించారు .విత్తనాలు,ఎరువులు కృత్రిమ కొరత సృష్టించరాదని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి అనూష వ్యవసాయ విస్తరణ అధికారులు శివకృష్ణ, శశివర్ధన్,ప్రవళిక ,డీలర్స్ పాల్గొన్నారు

# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికేచిల్లర రాజకీయాలు

**కెటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**



**గణపురం, ప్రజాజ్యోతి మే 27** ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నామని కెటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించగా, దానిని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ , బి ఆర్ ఎస్ నాయకులు స్వామి ఇతర నాయకులు ధైర్యంగా అడ్డుకున్నారని వారి పై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ ,భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు లు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో
# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి**

**మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు**


**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**



**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్, మే 27 (ప్రజా ప్రతినిధి)** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్ళు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసి పోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పని చేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్య వేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జీలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డగోలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్ల నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29, 30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో కొంత శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి

## ఎంపీ కడియం కావ్య




**స్టేషన్ ఘనపూర్, మే 27 (ప్రజాజ్యోతి) :**
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జఫర్ గడ్ మండలాలకు సంబందించిన 68మంది లబ్ధిదారులకు 32లక్షల 82వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని అన్నారు. నియోజకవర్గం లో విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ దేవాదుల ద్వారా ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించేందుకు కాలువల అభివృద్ధి, 100పడకల అస్పత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ఒక్క ఏడాది కాలంలోనే 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికే దక్కుతుందని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రిని, సంబంధిత శాఖ అధికారులను అనేక సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అవసరమైన చోట అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కమ్యూనిటీ హాల్లు, సెంట్రల్ లైటింగ్, రోడ్ల నిర్మాణానికి ఎంపీ నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఎవరెన్ని రకాలుగా మాట్లాడిన ఎవరు ఎం చేస్తున్నారనేది ప్రజలకు తెలుసని, మాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పీ ఏ సి ఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, కొలిపాక సతీష్, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా కాట్రేవుల సింహాద్రి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 27.**



బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా చిట్యాల మండలం, గోపాలపూర్ గ్రామానికి చెందిన కాట్రేవుల సింహాద్రి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు, బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నాయకత్వంలో బీసీ విద్యార్థుల హక్కుల కోసం, బీసీ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా పరిధిలోని అన్ని కళాశాలలు, మండలాలలో కమిటీలను ఏర్పాటు చేసి బీసీల పోరాటాన్ని బలోపేతం చేయాలని సింహాద్రి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ప్రకటించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంగా ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చినందుకు మహనీయుల ఆశయ సాధన కోసం జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేస్తానని బీసీ విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

## ఐజేయూ మండల అధ్యక్షులు సల్మాన్



**కొత్తగూడ మే 27 ప్రజాజ్యోతి**
సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణంలో మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి సంతాపం ప్రకటించింది..ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు అని,దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కోట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి , వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్ గా వ్యవహరించారు... హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్...పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్... లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తులం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్ , తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసూ వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత నిస్తుంది

## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



ఖానాపురం మే 27 (ప్రజాజ్యోతి)
ఖానాపూర్ మండలాల మహిళా సమాఖ్య మహాజన సమావేశా%శీ%. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిఖానాపూర్ మండల సమాఖ్య సభ్యులకు రూ.10 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ. మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ.18 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.అనంతరం ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ఉపాధ్యాయులు ప్రజలను చైతన్య పరచాలి : డిఇఓ రాజేందర్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మే 27**




భూపాలపల్లి మరియు ములుగు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు మరియు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు మానవ అక్రమ రవాణా పై రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొని శిక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సమాజ భాగస్వాములై మానవ అక్రమ రవాణా అరికట్టడంలో తమ వంతు పాత్ర వహించి, ప్రజలను చైతన్య పరచాలని తెలియజేశారు, మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వామి అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చునని అన్నారు. సైబర్ ట్రాఫికింగ్ లో భాగంగా ప్రతి గ్రామంలో సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని ప్రతి ఒక్కరు ఈ విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. మానవ అక్రమ రవాణా జరుగుతుందని భావించిన సందర్భంలో టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 100, 181, 1930 సైబర్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బాలిక శిశు అభివృద్ధి అధికారినణి వి శైలజ, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, పాఠశాలల ఉపాధ్యాయులు 62 మంది పాల్గొన్నారు.

# టిజీ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభకు తరలి వెలుదాం

**హనుమకొండ జిల్లా కమిటీ**



**పరకాల, మే 27, ప్రజా జ్యోతి**

తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్143) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మస్కపురి సుధాకర్, అర్శం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ గోడపత్రిక ను మంగళవారం పరకాల అమరధామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్, రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ నాయకులు బొమ్మగాని ఆదర్శ్ , దొమ్మటి శ్రీకాంత్, పరకాల యూనియన్ నాయకులు, పరకాల, శాయంపేట, నడికూడ మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు

**ఆత్మకూరు, మే 27 (ప్రజాజ్యోతి):**



ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించినట్టు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ మేరకు మండలంలోని 18 మంది యువకులు ఉద్యోగ శిక్షణకు దరఖాస్తులు అందించారు. వీరికి వరంగల్ నుంచి పోచం మైదాన్ నందు గల దీన్ దయాల్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వమన్నారు ఈ శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన వసతి, యూనిఫామ్ బుక్స్ 3000 స్కాలర్షిప్ అందించినట్లు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు.

# పెద్దమ్మతల్లి గుడికి మాజీ ఎంపీటీసీ 50 వేల విరాళం

**శాయంపేట మే 27 ప్రజాజ్యోతి :**



మండలంలోని సాధనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ వంగాల రమాదేవి నారాయణరెడ్డి దంపతులు 50 వేల రూపాయలను మంగళవారం వారి నివాసంలో ముదిరాజ్ కులస్తులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుట పెద్దమ్మతల్లి ఆశీస్సులతో సాదనపల్లి గ్రామ మండల ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషలతో పాడి,పంటలతో ఆయురారోగ్యలతో వుండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ గౌస్ గ్రామ పెద్దలు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి, సాదు శ్రీను, మిట్టపల్లి సదానందం, మిట్టపల్లి శ్రీను, మాజీ. సర్పంచ్ కత్తుల సాంబయ్య బేర్గు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కేజీల గంజాయి పట్టివేత

**శాయంపేట 27 ప్రజా జ్యోతి:**



మండలంలోని మాందారిపేట స్టేజ్ వద్ద 6 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు సీఐ రంజితరావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై పరమేష్ సిబ్బందితో మంగళవారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడ ఒక వ్యక్తి బ్యాగుతో అనుమానంతో కనబడగా అతనిని తనిఖీ చేయగా తన వద్ద నుండి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్కు పంపినట్టు సీఐ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న అతను మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా బల్లాపూర్, గ్రామానికి చెందిన సయ్యద్ షార్ గా గుర్తించారు. అతను ఒడిస్సాలో జితేందర్ కుమార్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

# మనోహర్‌ను పరామర్శించిన నాగుర్ల



**పరకాల, మే 27, ప్రజాజ్యోతి**

పరకాల సదాశివ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ మనోహర్ అనారోగ్యంతో పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**పరకాల, మే 27, ప్రజాజ్యోతి**

నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఆమదాపురం శంకర్రావు అకాల మరణం చెందగా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి బాధితుడి కుమారులు రాజు, శ్రీనివాస్, శ్రీధర్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. వారితో పాటు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి, రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు, నాయకులు కోడె పాక అన్న మొగిలి, కోడెపాక సారయ్య, ఐలయ్య, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం



**పరకాల, మే 27, ప్రజాజ్యోతి**

పురపాలక సంఘం పరకాలలో 2025 సంవత్సరము మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములు చేపట్టుటకు ప్రభుత్వం రూపొందించిన నియమ నిభంధనలపై అలాగే లబ్దిదారులు నిర్మాణము చేపట్టే క్రమంలో వారు కొనుగోలు చేయు మెటీరియల్ రేట్లు ఎక్కువ కాకుండా చూడడం కొరకు కార్యాచరణలో భాగంగా మంగళవారం రోజు పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ ముట్లడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిర్మాణంలో లబ్ధిదారులకు ఎక్కువ ఖర్చు కాకుండా సూచించిన రేట్లకు కొనుకోలు చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ జి వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ ఆకాంక్ష, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.